TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 254 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.10.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఇంటర్ విద్యార్థులకు జూన్ నుంచి మధ్యాహ్న భోజనం: భట్టి




బోనకల్ అమృత్ తెలంగాణ:అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలని, ఏ ఆయుధం తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదని, కేవలం అక్షరం ద్వారానే సమ సమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా కూడా స్పష్టమైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ అర్ధాకలితో బడికి పోకూడదని, అర్ధాకలితో బడికి పోయిన విద్యార్థి సరిగా పాఠాలను అర్థం చేసుకోలేడని, చదువుపై ఏకాగ్రత చూపలేడని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థుల మనసుకు ఎక్కవని తెలిపారు.

ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ రెండు నుంచి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతుందని, ఈ పెట్టుబడి ఏది వృధా కాకూడదని ఆయన కోరారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారికి కావలసిన సౌకర్యాలన్ని కల్పిద్దామని తనతో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగా చదువుకోవాలి ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయక చదువుకోలేకపోయాం అనే బాధ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డకు ఉండకూడదనే కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రం బాగుపడాలని కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అయితే దురదృష్టవశాత్తు గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు సమృద్ధిగా ఉన్న రాష్ట్ర వనరులను దేనికోసం ఖర్చు పెట్టాలో దానికి ఖర్చు పెట్టకపోవడంతో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను బోధించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతి పాఠశాలను 100 కోట్ల పెట్టుబడితో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం లో బోధన, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ బోధన పరికరాలు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అక్కడే ఉండేలా క్వార్టర్లు సైతం నిర్మిస్తున్నామని వివరించారు.

అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకొని ఒక వసుదైక కుటుంబ భావన ఏర్పాటు చేసేందుకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకొని సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తోపాటు రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రతి



నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. మొత్తం 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తున్నాం, సెమీ రెసిడెన్షియల్ విధానంలో ఈ పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలీ నాలి చేసుకుని వచ్చిన సంపాదనతో గ్రామానికి వచ్చే ప్రైవేటు పాఠశాల బస్సులో తమ పిల్లలను రెడీ చేసి పంపుతున్నారని, వారు ఆర్థికంగా భారానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారికి చేయూతను ఇచ్చేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వాహనాలు ఉదయాన్నే గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొని వస్తాయని తెలిపారు. విద్యార్థులు రాగానే వారికి అల్పాహారం ఉచితంగా అందిస్తాం, మధ్యలో వారంలో మూడు రోజులపాటు పాలు, మూడు రోజులు పాటు రాగి జావా వంటి పోషక పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం విద్యాబుద్ధులు నేర్పడం, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను వారి ఇళ్ల వద్ద ఉచిత రవాణా సౌకర్యంతో దించి వస్తాయని తెలిపారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో నాణ్యమైన పోషక ఆహారంతో పాటు, క్రీడా సౌకర్యాలు, కంప్యూటర్, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ఉన్నతంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఉండబోతున్నాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు పేద, మధ్యతరగతి వర్గాలు ఫీజుల పేరిట చేసే ఖర్చును ఆదా చేసి ఆయా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో ఈరోజు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8, 9 ,10 తరగతుల, ఇంటర్మీడియట్ విద్యార్థిని- విద్యార్థులకు సైకిల్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, ఖమ్మం ఆర్డీవో నక్క శ్రీనివాస్ రావు, కల్లూరు డిఎల్ పిఓ విజయలక్ష్మి, రాష్ట్ర గెడ్డంగుల సంస్థ కార్పొరేషన చైర్మన్ రాయల వెంకటేశ్వరరావు హస్తకాలల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు డి ఐ ఈ ఓ కందుల రవిబాబు, ఏపీవో రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్ కుమార్, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి,

ఎంపీడీవో రుణావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, విద్యుత్తు ఏ డి ఏ యార్లగడ్డ వెంకట ఆనంద్ కుమార్, ఏ ఈ తోకల మనోహర్, ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కోటాపై కేంద్ర కేబినెట్ నిర్ణయం ఏకపక్షం

**జనగణనలో ఓబీసీ గణన చేసి దానికి అనుగుణంగా మహిళా కోటాలో ఓబీసీలకు సబ్ కోటా కల్పించాలి**

**జాగృతి పోరాటాలతోనే మహిళా బిల్లు కార్యరూపం దాల్చుతోంది**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో బీజేపీ మోసపూరితంగా వ్యవహరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఈ బిల్లు అమలులో 2011 జనాభా లెక్కలను ప్రతిపాదికగా తీసుకుంటామని చెప్పటం మహిళా లోకాన్ని మోసం చేయటమేనన్నారు. మహిళా కోటాకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో గురువారం ఆమె వీడియో సందేశం విడుదల చేశారు. ప్రస్తుతం చేపట్టే జనగణనలో ఓబీసీ గణన చేయాలని డిమాండ్ చేశారు. జనగణన లో కులం కాలమ్ ఉన్నా వాళ్లు ఓబీసీలకు చెందుతారు అనే క్లాసిఫికేషన్ లేదన్నారు. దీంతో బీసీల జనాభా ఎంత అనే లెక్క తేలదన్నారు. జనగణన లో ఓబీసీలను లెక్కించి ఆ తర్వాతే మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా కోటా విషయంలో బీజేపీ చేస్తున్న అన్యాయంపై పోరాటానికి బీసీ మహిళలంతా సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు.

**డ్రాఫ్ట్ బిల్లు ముందే ఇవ్వాలి**

మహిళ రిజర్వేషన్ల బిల్లు అమలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ సమావేశాలకు ముందే డ్రాఫ్ట్ బిల్లును అన్ని పార్టీలకు ఇవ్వాలని కవిత కోరారు. లేదంటే అభ్యంతరాలు చెప్పే అవకాశం ఉండదన్నారు. బిల్లుపై చర్చ జరిగే రోజు ఉదయమే సభ్యులకు బిల్లు పత్రులను ఇస్తామని చెప్పటమంటే కచ్చితంగా ఇది అన్యాయం చేసే కుట్రనని మండిపడ్డారు. డ్రాఫ్ట్ బిల్లును ముందే ఇచ్చే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు దేశంలోని జాతీయ పార్టీల నేతలతో మాట్లాడతానని కవిత చెప్పారు. పార్లమెంట్ లో మహిళ బిల్లు విషయంలో బీజేపీ వైఖరిని నిరసిస్తూ మహిళలకు న్యాయం చేసే విధంగా అన్ని పార్టీలు ఒక్కటవ్వాలని కోరారు.

**మహిళ బిల్లు రావటంలో జాగృతిదే కీలక పాత్ర**

దేశంలో మహిళ రిజర్వేషన్ల బిల్లు రావటంలో జాగృతి ది కీలక పాత్ర ఉందని కవిత చెప్పారు. ఈ బిల్లు కోసం ఢిల్లీలో దీక్ష చేసిన సందర్భాన్ని ఆమె గుర్తు చేశారు. దేశంలోని 18 పార్టీలను ఏకం చేసి బిల్లు కోసం పోరాటం చేసే విధంగా కోఆర్డినేట్ చేశామన్నారు. ఢిల్లీలో తాను చేసిన దీక్ష చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలు ఢిల్లీకి వచ్చి పోరాటం చేశారని చెప్పారు. మహిళ బిల్లు కోసం జాగృతి వెలిగించిన దీపం ద్వారా దేశంలోని 29 రాష్ట్రాల మహిళలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు జారీ: కలెక్టర్



వనపర్తి.అమృత్ తెలంగాణ: వనపర్తి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు కావడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 239 ప్రకారం 2022 లో జారీచేసిన అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఏప్రిల్ 30 తో ముగుస్తున్నందున మే, 1వ తేదీ నుండి 2 సంవత్సరాల కాల పరిమితితో కూడిన కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున జర్నలిస్టులు తేది: 12-4-2026 లోపు తప్పులు లేకుండా అన్ని ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.

## జీవన్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత..జర్నలిస్టులకు గాయాలు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జగిత్యాలలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీశాయి. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన తోపులాటలో మీడియా ప్రతినిధులు గాయపడటం, వారి పరికరాలు ధ్వంసం కావడం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులతో కలిసి జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో అక్కడ తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. అదుపుతప్పిన కార్యకర్తలు అక్కడ విధుల్లో ఉన్న మీడియా ప్రతినిధులపై పడిపోవడంతో పలువురు జర్నలిస్టులకు గాయాలయ్యాయి. తోపులాటలో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఖరీదైన వీడియో కెమెరాలు కిందపడి ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మీడియా ప్రతినిధులు, ఆ కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేసి నిరసన తెలిపారు.

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ అసహనం





హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు.

ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు.

భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు.

# నామినల్ మస్టర్ రోల్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందహించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





## సంబంధిత అధికారుల కు సమావేశంలో సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 9 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో పనిచేస్తున్న నామినల్ మస్టర్ రోల్ (ఎన్ఎంఆర్) కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ లో, గురువారం, ఎన్ఎంఆర్ వేజెస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దినసరి కార్మికుల చేతనాల పెంపు గురించి చర్చించారు. 2024 - 25 సంవత్సరానికి గాను 15 శాతం, 2025 - 26 సంవత్సరానికి 10 శాతం, 2026 - 27 సంవత్సరానికి 5 శాతం వేతనాలు పెంచారు. కార్మికుల శ్రమకు తగిన వేతనం ఇవ్వడం ద్వారా వారిని గౌరవించినవారిమౌతామని కలెక్టర్ తెలిపారు. కార్మికులకు సంబంధిత వేతనములు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజలింగు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో శంకర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 9 అమృత్ తెలంగాణ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, డిఎంహెచ్వో రాజేందర్, జెడ్పీ సీఈవో శంకర్, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ గడ్డపై పోరాడిన వీరుడు రాంజీ గోండ్

## 166వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, జల–జంగల్–జమీన్ హక్కుల కోసం బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన మహోన్నత పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ 166వ వర్ధంతి వేడుకలు నిర్మల్ జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆదివాసీ హక్కుల పోరాట సమితి 'తుడుందెబ్బ' మరియు జేఏసీ నిర్మల్ జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సాగించిన వీరోచిత పోరాటాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ, నిర్మల్ గడ్డపై రాంజీ గోండ్ సాగించిన పోరాటం అజరామరమైనదని, ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. రాంజీ గోండ్ వీరగాథను మరియు ఆదివాసీల సంస్కృతిని భవిష్యత్ తరాలకు సగర్వంగా అందించేలా ప్రభుత్వం తక్షణమే నిర్మల్‌లో రాంజీ గోండ్ మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఆదివాసీలకు అనేక హామీలు ఇచ్చి ఆ తర్వాత విస్మరించడం సరికాదని,

ఇచ్చిన ప్రతి మాటను తక్షణమే అమలు చేయాలని ఆయన హెచ్చరించారు. ఆదివాసీల అస్తిత్వం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల స్ఫూర్తితోనే నేడు హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్,

జిల్లా కార్యదర్శి తోడుసం గోవర్ధన్, మాజీ జిల్లా అధ్యక్షులు మొసలి చిన్నయ్య, కార్యదర్శి మాజీ సర్పంచ్ సూరత్ సాయన్న, పిఎసిఎస్ డైరెక్టర్ బోసాని రాజేశ్వర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. 1860లో వెయ్యి మంది అనుచరులతో కలిసి రాంజీ గోండ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమని, ఆయన ప్రాణాలు వదిలిన 'వెయ్యి ఉరుల మర్రి' ప్రాంతాన్ని ప్రభుత్వం ఒక గొప్ప చారిత్రక సాక్ష్యంగా తీర్చిదిద్దాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు.

# ఫారెస్ట్ ఆఫీసర్లను అడ్డుకున్న బాదంపల్లి గ్రామస్తులు

జన్నారం: అమృత్ తెలంగాణ: జన్నారం మండలం ఫారెస్ట్ ఆఫీసర్లను బాదం పెల్లి గ్రామ శివారులో గ్రామస్తులతో పాటు ట్రాక్టర్ యజమానులు అడ్డుకున్నారు. గోదావరి నుండి ఇసుకను తీయకుండా ఇబ్బందుల కలిగిస్తున్నారని, ఇసుక లేకుంటే ఇళ్ల నిర్మాణలు ఎలా జరుగుతాయని ఫారెస్ట్ ఆఫీసర్లను నిలదీశారు. ఎఫ్టిఓ శివ్, ఆసీస్ సింగ్ డి ఎఫ్ ఓ రామ్మోహన్ మాట్లాడుతూ.. టైగర్ జోన్ పరిధిలో ఎక్కడి నుంచి కూడా ఇసుక తీయడానికి వీలు లేదన్నారు. ఇసుక కావలసినవారు కాళేశ్వరం ఇతర రీచుల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. ఇసుకను అతి తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటుతాయన్నారు. దీంతో ప్రకృతి వినాశనం అవుతుందన్నారు. కాగా గ్రామస్తులు బాదం పెల్లిలోనే ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులతో దృష్టికి తీసుకెళ్తామని అటవీ అధికారులు తెలిపారు.

# మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మైసమ్మ పడుగ



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 09: పట్టణ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మైసమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో మున్సిపల్ కార్యాలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఆఫీస్ సిబ్బంది, కార్మికులు కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం విశేషం.

# బిఆర్ఎస్ లో చేరిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

## అభిమానుల అభిప్రాయంతోనే భవిష్యత్ కార్యాచరణ



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 09: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం నాడు కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువను కప్పుకున్నారు. తన అభిమానుల అభిప్రాయం మేరకు భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తానన్న జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఏ పార్టీలో చేరేది స్పష్టంగా ప్రకటించని మాజీ మంత్రి జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవడంతో కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు జీవన్ రెడ్డి తెరదించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చారు. అనంతరం జీవన్ రెడ్డి అనుచరులు సైతం బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. గత గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న ఊహగానాలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీరదించారు. ఆయన టిఆర్ఎస్ లో చేరారు. ఈ క్రమంలో ఇవాళ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

# ఇంటికి చేరుకున్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి



కోరుట్ల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 09: మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి బుధవారం సాయంత్రం కోరుట్లలోని ఆయన స్వగృహానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన చిననాటి మిత్రులు, బంధువులు ఆయనను కలిసారు. బంధువులను కలిసిన తిరుపతి బావోద్వేగానికి లోనయ్యాడు.

ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను జనజీవన స్రవంతిలో కలిసిన తరువాత మొదటిసారిగా సొంత ఇంటికి రావడం జరిగినదని తెలిపాడు. తాను ఉద్యమబాటలో వెళ్లినాకా తిరిగి మళ్లీ సొంత ఇంటికి వస్తానని కలలో కూడా అనుకోలేదని అన్నాడు. తనను కలవడానికి చిననాటి మిత్రులు బంధువులు రావడం సంతోషంగా వుందని తెలిపాడు. ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తాను చెప్పాలని అనుకున్నది గతంలోనే పాత్రికేయ సమావేశంలో తెలిపానని అన్నారు. ప్రస్తుతం తాను తన బంధుమిత్రులను, చిననాటి స్నేహితులను కలవడానికి వచ్చానని అన్నాడు. ఇకపై తన వ్యక్తిగత జీవితానికే పరిమితం కాకుండా ప్రజాజీవితంలో వుంటానని తెలిపాడు.

# గంజాయి విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్ : కేజీ గంజాయి స్వాధీనం

## గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు : నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణానికి చెందిన ఒక నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నిషేధిత గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్నాడు. నిందితుడు పండ్ల వ్యాపారం ముసుగులో గంజాయి అమ్ముతున్నాడు అని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని భోకర్ ప్రాంతానికి వెళ్లి, గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి నిర్మల్‌కు తీసుకొచ్చాడు. అనంతరం నిర్మల్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం అందడంతో, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిందితున్ని,నిర్మల్ పట్టణంలోని నారాయణ థియేటర్ ముందు ప్రత్యేక దాడి నిర్వహించి నిందితుడిని పట్టుకున్నారు. ఇతడు పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు బ్లేడ్ లతో తనని తాను గాయపరిచుకోవడం, తల గోడకు వేసి కొట్టుకోవడం లాంటివి చేస్తాడు. ఈ సందర్భంగా అతని వద్ద నుండి సుమారు 1 నిస్త్ర నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.సమ్మయ్య కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, లి చేస్తున్న లిగాంజా గస్తీ కార్యక్రమం లో భాగంగా ఈ నిందితున్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...

జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై డయల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కి సమాచారం అందించ గలరని టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య తెలిపారు.

# ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీడీవో కు పిర్యాదు



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 09: బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాల పంపిణీలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమేయం లేకుండా, రాజ్యాంగ విరుద్ధంగా, ప్రోటోకాల్ పాటించకుండా కొందరు వ్యక్తులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని మద్దునూర్ సర్పంచ్ గాలిపెల్లి భారతి మహేష్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులు బుధవారం ఎంపిడిఓ, తహసీల్దార్ లకు ఫిర్యాదు చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనధికారికంగా నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సంఘటనపై అధికారులు విచారణ చేపట్టాలని కోరారు

# మాల సంక్షేమ సంఘ భవనంలో, బుద్ధ జయంతి మరియు అంబేద్కర్ జయంతి



మాల సంఘం ఆధ్వర్యంలో పోస్టల్ ఆస్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు సంఘ నాయకులు

ఈ సందర్భంగా 1.5.2026 న అశోక బుద్ధ విహార్ ఆదిలాబాద్ నందు ఉత్సవాలను నిర్వహించబడును. ఈ కార్యక్రమం యొక్క పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్రావ్ వాగ్మారే అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్,

దాదాసాహెబ్ జవాడే ప్రధాన కార్యదర్శి కాంతారావు వాగ్మారే కోశాధికారి మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్,ప్రధాన కార్యదర్శి సుధాకర్,వ్యవస్థాపన అధ్యక్షులు బేర దేవన్న సీనియర్ నాయకులు సింగర్ అశోక్ మేదరి స్వామి యువ నాయకులు చిలుక పోచన్న, సూర్యకాంత్,దయానంద్ కామ్లే తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి పోరుబిడ్డ రాంజీ గోండ్ 166వ వర్ధంతి అదిలాబాద్ జిల్లా సెంటర్లో వేడుకలను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.



పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ నుంచి గురువారం బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ హాజరై ఆయన విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నేతలు పలు సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా.... వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా అంటే అడువుల జిల్లానే కాకుండా ఆదివాసుల జిల్లా అని గుర్తు చేశారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని పేర్కొన్నారు. దేశ స్వతంత్ర్య సమరంలో రాంజీగోండ్ పాత్ర కీలకమన్నారు. స్వతంత్ర్య ఉద్యమంతో పాటు ఆదివాసుల హక్కుల కోసం కూడా పోరాడారని గుర్తు చేశారు. చిన్నచిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకునే వారు స్వతంత్ర్య సమర యోధులను ధైర్యసాహలను స్ఫూర్తిగా తీసుకుంటే ఎంతటి సమస్యనైన సాధించవచ్చని తెలిపారు. అదే విధంగా ఆదివాసీ నాయకులు పలు సమస్యలను తెలియజేశారని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మడావి రాజు, సిడం రాంకిషన్, కుర్సుంగ తనాజీ, గేడం మాదవ్, జంగు పటేల్, దుర్వ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపెల్లి లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ జాతర లో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఎప్రిల్ 09:జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహా జాతరకు గౌరవనీయులైన జువ్వాడి నర్సింగ్ రావు గురువారం హాజరయ్యారు. ఆయన జాతరలో పాల్గొని భక్తులతో మాట్లాడారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఏలేటి వెంకట్రెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు కంచి రాజు, జిల్లా కిషన్ సేన అధ్యక్షుడు జలపతి రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పలువురు గ్రామ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# 15 కోట్ల అభివృద్ధికి సంబంధించిన టెండర్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## ఎమ్మెల్యే కృషితోనే నిర్మల్ పట్టణ అభివృద్ధి : బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణ అభివృద్ధికి మంజూరైన రూ. 15 కోట్ల కు సంబంధించి పాత టెండర్లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగానే నిర్మల్ పట్టణాన్ని అమృత్ పథకంలో చేర్చారని గుర్తు చేశారు. ఈ మేరకే కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ పథకం కింద మొదటగా 62.50 కోట్లతో పట్టణంలో త్రాగు నీటి సౌకర్యానికి మంజూరైనట్లు తెలిపారు. అలాగే మురికి నీటి శుద్ధి కోసం STP( సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 42 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అత్యవరంగా 50 కోట్లు అవసరమని ఎమ్మెల్యే గారు రాష్ట్ర ప్రభుత్వంకు ప్రతిపాదిస్తే రూ. 15 కోట్లు మంజూరు చేశారన్నారు.

కాగా మున్సిపల్ లో కొత్తగా పాలనలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధిని అడ్డుకునేలా తీసుకున్న ఈ టెండర్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేని ఎడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, పట్టణ బీజేపీ కౌన్సిలర్లు సాదం అరవింద్, గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, శాంశంక్, ఖమ్మం సురేందర్, జింక సూరి, సాత్విక్, సూరజ్ నాయక్, విఠల్, డా. కృష్ణ మోహన్, ముత్యం, ఈశ్వర్, తో పాటు మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణలి మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 9, 2026: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా, విద్య వైద్య, రహదారులు భవనాల శాఖల అధికారులతో అరైవ్ – అలైవ్ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రతపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఆయా జిల్లా అధికారుల అధ్యక్షతన కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన గ్రామ స్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు గ్రామ రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలకు సర్పంచ్ చైర్మన్‌గా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, యువత సభ్యులుగా వ్యవహరిస్తారని, గ్రామాల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బోర్‌వెల్స్ మూసివేత, రహదారుల పక్కన పొదల తొలగింపు, బ్లైండ్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, గ్రామస్థాయిలో రహదారి భద్రత ప్రచారం కోసం వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. 14వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, మండల స్థాయిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, జీబ్రా క్రాసింగ్స్ పునరుద్ధరణ చేపట్టాలని తెలిపారు. 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా పిల్లలకు మైనర్ డ్రైవింగ్, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలల వద్ద రహదారి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ బస్సులు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై సూచనలు చేయాలని తెలిపారు. 16వ తేదీన సోషల్ మీడియా ద్వారా రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైవర్లలో చూపు సమస్యలు ఉన్న వారిని గుర్తించడం, వాహన భీమా, రిజిస్ట్రేషన్ పత్రాల తనిఖీ, భారీ లోడ్ వాహనాల పర్యవేక్షణ, వాహనాలకు రియర్ వ్యూ మిర్రర్లు తప్పనిసరి చేయడం, డ్రైవర్లకు యూనిఫారం పాటించడంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. 17వ తేదీన "గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్" కార్యక్రమం నిర్వహించాలని, వాలంటీర్లు, ప్రజలకు రహదారి ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, ప్రమాదంలో గాయపడిన వారిని సమయానికి రక్షించే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18న "జీరో ఎన్ఫోర్స్‌మెంట్ డే"గా పాటించాలని, రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని, పాఠశాల బస్సుల తనిఖీలు నిర్వహించాలని, పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు మెరుగుపరచడం, జిల్లా వ్యాప్తంగా స్పీడ్ లిమిట్స్ అమలు చేయడం, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా అధికారులు ఈ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని కార్యచరణ ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి పి ఎ.భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 9, 2026: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు,

మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల ఎస్ఐ నరేష్ ను కలిసిన మాల మహానాడు అప్ సభ్యులు



జగిత్యాల అమృత్ తెలంగాణ ఎప్రిల్ 09: మల్యాల మండలం లోని పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ కుమార్ ని మాల మహానాడు అప్ జిల్లా అధ్యక్షులు చిత్తరి ప్రభాకర్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది మండలంలో మాలలపై జరుగుచున్న దాడులను గురించి మాట్లాడం జరిగింది.కచ్చితంగా న్యాయం చేస్తాను అని ఎస్ఐ నరేష్ చెప్పడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో మాల సంఘం అధ్యక్షులు కమలాకర్, మ్యాదంపల్లి సర్పంచ్ గతం అంజయ్య, మల్యాల మాల సంగం అధ్యక్షులు ముద్ద మల్ల స్వామి,మాజీ సర్పంచ్ జనప హన్మాండ్లు, నాయకులు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలి



మిడ్జిల్ అమృత్ తెలంగాణ:పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయాలని పాలమూరు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు బోయినపల్లి వాడియాల గ్రామాలలో అకస్మికతనికి నిర్వహించారు. బోయిన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, నర్సరీ, డ్రైనేజ్ సిసి రోడ్లు పరిశీలించారు. గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ కాలువలు శుభ్రపరచాలని, ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. వాడియాల గ్రామంలో మూగజీవాలకు ఏర్పాటుచేసిన నీటితోట్లలో నీరు నింపడంతో సిబ్బందిని అభినందించారు. మండల శాఖ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, మధు కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయి క్రీడల్లో సత్తా చాటాలి



మిడ్జిల్ అమృత్ తెలంగాణ:గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులలోని నైపుణ్యతను వెలికితీయడానికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామస్థాయి నుండి క్రీడలను ప్రారంభం చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ క్రీడా మైదానంలో ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ లో భాగంగా క్రీడా పోటీలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరాజు. బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ తో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యువకులలో చైతన్యం తీసుకురావడానికి మండల స్థాయిలో క్రీడా పోటీలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది అని తెలిపారు. క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు, స్నేహభావాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు తాలూకా స్థాయిలో, జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో, ఎంపిక చేయబడతారని తెలిపారు. మండల క్రీడాకారులు దేశ స్థాయికి ఎంపికై గ్రామానికి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివా రెడ్డి, జిల్లా నాయకులు రాజేశ్వర్, పల్లె తిరుపతి, వాడియాల నరేష్, నరేందర్, వాసుదేవ్, శేఖర్, పీడీ లు రాజశేఖర్, శంకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




వనపర్తి: అమృత్ తెలంగాణ:జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి హాల్లో జిల్లా కలెక్టర్ భూభారతి పెండింగ్ అప్లికేషన్లు సహ సాదాభైనామ అప్లికేషన్ల అంశంపై అన్ని మండలాలు తహసిల్దార్లు ఇతర రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైల్స్ ను కలెక్టర్ లాగిన్‌కు పంపడంతో పాటు వాటి యొక్క ఫిజికల్ ఫైల్స్ కూడా పంపాలని సూచించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను జీఓ 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించి అన్ని మండలాల్లో తహసిల్దార్ ల వద్ద ప్రత్యేకంగా జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు. అదేవిధంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా తహసీల్దార్లు తమ సీఎంఎంఎస్ లాగిన్‌లో హెచ్ఎల్‌బిలను (హౌస్ లిస్టింగ్ బ్లాక్) క్రియేట్ చేయడం మొదలుపెట్టాలన్నారు.

చిన్న గ్రామాలను గుర్తించి వాటిని త్వరగా హెచ్ఎల్‌బిలు క్రియేట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో సంచలనం



జగిత్యాల.అమృత్ తెలంగాణ: తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నేడు జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవడానికి కేటీఆర్ హైదరాబాద్ నుండి జగిత్యాలకు బయలుదేరారు.

జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ

కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి వందలాది బైక్లతో భారీ ర్యాలీగా కేటీఆర్ ను జీవన్ రెడ్డి నివాసానికి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధమయ్యారు. కేటీఆర్ రాకతో జగిత్యాల పట్టణమంతా గులాబీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయి గులాబీమయంగా మారింది. అయితే ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ లోకి ఆహ్వానించేందుకే కేటీఆర్ ఈ పర్యటన చేపట్టినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్ లో చర్చలు జరపగా, నేడు ప్రత్యక్షంగా భేటీ అయి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. ఈ భేటీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కూడా పాల్గొననున్నారు.

ముగిసిన నిరీక్షణ.. కేడర్ లో ఉత్సాహం...

సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరబోతున్నారనే వార్తలతో జిల్లాలోని గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్ రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి అధికారికంగా గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

గొంతులో పడనున్న ఎలక్కాయా..

అనుకున్నట్లుగానే అన్ని సవ్యంగా జరిగినట్లయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లోకి చేరనున్నారు. భవిష్యత్తులో జగిత్యాల నియోజకవర్గ టికెట్ ఆయనకే దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇదే జరిగితే మొన్నటి వరకు టికెట్టు కోసం ఆశపడ్డ చోటా మోటా నాయకులకు గొంతులో ఎలక్కాయా పడనుందని ఆ పార్టీ శ్రేణులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నాయి. జీవన్ రెడ్డి అవినీతి ఆరోపణలకు దూరంగా ఉన్న నాయకుడిగా పేరు పొందారు. ఇదే జరిగితే కొంతమంది నాయకులు ఆ పార్టీ నుండి వెళ్లిపోయే అవకాశాలు కలగనున్నాయి.

కొండగట్టు ప్రమాదం

కొండగట్టు ప్రమాదంలో అంత మంది చనిపోతే కనీసం పరామర్శించడానికి రాని కేటీఆర్ నేడు అధికారం కోల్పోయిన తర్వాత మాజీ మంత్రి జీవన్ రెడ్డిని తమ పార్టీలోకి ఆహ్వానించడానికి జగిత్యాలకు రావడంపై కొండగట్టు బాధిత కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేము.

# ఆర్ఎంపీ, పీఎంపీ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



కన్నాయిగూడెం:అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా లక్ష్మిపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు వనం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ముప్పనపల్లి గ్రామానికి చెందిన వంతంగి నాగరాజును(హనుమాన్ మెడికల్ స్టోర్స్ యజమాని) ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అలాగే ఉపాధ్యక్షులు సుగ్గుల సుధాకర్, కోశాధికారిగా బుద్దె సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా బరపాటి నర్సింహారావు, టక్కెడం దేవాసియాను ఎన్నుకున్నారు.. గౌరవ సలహాదారులు తడకల జగన్, కృష్ణ మూర్తిని ఎన్నుకున్నారు. కన్నాయిగూడెం మండల నూతన కమిటీ ఏకగ్రీవం కావడానికి సహకరించిన సభ్యులందరికి అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తూ, సంఘ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, నరేష్,మహేందర్,శ్రీనివాస్,రాజశేఖర్,వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

# ఈ పోస్ట్ మాస్టర్ మాకొద్దని పింఛనుదారుల ధర్నా




నెక్కొండ :అమృత్ తెలంగాణ: ప్రతినెల వృద్ధ, వికలాంగ, వితంతు పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న పోస్టుమాస్టర్ ను వెంటనే బదిలీ చేయాలంటూ గురువారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదుట పింఛన్దారులు, పట్టణ ప్రజలు ధర్నా చేపట్టారు. ప్రతినెల వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అందించే పింఛన్ల పంపిణీలో పోస్ట్మాస్టర్ రత్నమాల సకాలంలో పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉండగా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ జాప్యంతో ఇబ్బందులు పడుతున్నట్లు పింఛన్దారులు వాపోయారు. మండలంలోని అన్ని గ్రామాలలో సకాలంలో పింఛన్లు పంపిణీ చేస్తుంటే నెక్కొండ పట్టణంలో మాత్రం పోస్టుమాస్టర్ రత్నమాల పింఛన్ల పంపిణీలో తీవ్ర జాప్యం చేసి ఆలస్యంగా అందించడంతో ఆర్థికంగా, పోస్టు ఆఫీస్ చుట్టూ పలుమార్లు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని పింఛన్దారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్దారులతో కలిసి స్థానికులు దాసరి శ్రీనివాస్, రవిబాబు, వరుణ్, శ్రీకాంత్, వినోద్, చందపాషా, వీరమ్మ, నూరజన్, విజయరాణి, కుమార్, కట్టయ్య తదితరులు పింఛన్దారులతో కలిసి ధర్నాకు దిగారు. తపాల శాఖ ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే పింఛన్లు అందించకుండా ఇబ్బందులు గురి చేస్తున్న పోస్ట్ మాస్టర్ రత్నమాలను బదిలీ చేయాలంటూ పట్టణ ప్రజలు, పింఛన్దారులు పోస్ట్ ఆఫీస్ ఎదుట ధర్నాలో డిమాండ్ చేశారు.

# ఘనంగా ఆలేరు సర్పంచ్ జన్మదిన వేడుకలు



నెల్లికుదురు :అమృత్ తెలంగాణ: గ్రామ అభివృద్ధి, కార్యకర్తలేనా బలమని, ఆలేరు గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరుస్తున్న సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ గ్రామ ఉపసర్పంచ్ తెలిపారు. ఈ క్రమంలో గురువారం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని పేదలకు పండ్లను పంచారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ గా నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి అయిన తర్వాతనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని సమస్య లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నరని అన్నారు. వార్డు సభ్యులు నరేష్, అక్తర్, భాగ్యలక్ష్మి,సుగుణమ్మ, వెంకటమల్లు, మల్లేష్, కాంగ్రెస్ సీనియర్లు అజీమ్, సుమన్, బిక్షపతి, యుగేందర్,సుధాకర్,సూరయ్య, రాజన్న, రమేష్, జనార్దన్, యాకన్న శ్రవణ్,మరియు మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కోర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్ధవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com